ఆరోగ్యం, శారీరక శుభ్రతపై అవగాహన

మాట్లాడుతున్న వైద్యురాలు దయానా

ప్రజాశక్తి-ముమ్మిడివరం

విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం, శారీరక శుభ్రత లపై అవగాహన ఉండాలని ముమ్మిడివరం సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎన్.దయానా అన్నారు. నగర పంచాయతీ పరిధిలో ప్రైవేట్ స్కూల్ నందు ఎవ్వె ఇంటర్నేషనల్ కరస్పాండెంట్ జెవిఎల్. నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం 'విద్య - వ్యక్తిగత ఆరోగ్యం - శారీరక శుభ్రత' పై అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం ఇటీవల నిర్వహించిన ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన వారికి ముమ్మిడివరం సిఐ ఎన్.కొండయ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శృతి, విత్తనాల వర ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

'ఆశా'ల నిర్బంధం

- ఎక్కడికక్కడ అరెస్టులు
- పోలీస్‌స్టేషన్లకు తరలింపు
- 'చలో విజయవాడ' నేపథ్యంలో నిరసన తెలిపిన ఆశా కార్యకర్తలు

ఆత్రేయపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్ల నిరసన

మండపేట డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఆశాకార్యకర్తలు తమ సమస్యలు పరిష్కారం పరిష్కారం కోసం గురువారం తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు జిల్లాలో తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన తెలిపారు. **అమలాపురం** ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు పిలుపుమేరకు విజయవాడ బయలుదేరిన ఆశాలను పోలీసులు ద్వారా జగన్ ప్రభుత్వం అరెస్టులు చేయించింది. నిర్బంధానికి వ్యతిరేకంగా ఆశాలు తీవ్రంగా ప్రతిఘటించారు. ఆశా వర్కర్ల డిమాండ్లపై గురువారం తలపెట్టిన చలో విజయవాడ ధర్నా కార్యక్రమం ఉద్రిక్తలకు దారితీసింది. బుధవారం నుంచే సచివాలయ పోలీసులు ద్వారా ఆశాల ఇళ్లకు వెళ్లి ఆటోలు ద్వారా స్టేషన్లకు తరలించారు. రైల్వే స్టేషన్లలో, బస్ స్టేషన్లలో సొంత వాహనాలు పెట్టుకుని వెళ్తున్న ఆశాలను సైతం నిర్బంధించారు. ఉదయం ఏడు గంటలకు అరెస్టు చేసి రాత్రి 10 గంటల వరకు కల్యాణ మండపాల్లో, పోలీస్ స్టేషన్లో విజయవాడ వెళ్లే ట్రైన్స్ అన్ని వెళ్లిపోయేదాకా నిర్బంధించారు. అర్ధరాత్రి టికెట్లు కొనుక్కుని ఆర్టీసి బస్సులు ఎక్కిన ఆశాలను సైతం ప్రయాణ మార్గాల్లో ఐ.పోలవరం, కాట్రేనికోన, అమలాపురం, రాజోలు, మలికిపురం వద్ద బలవంతంగా స్థానిక స్టేషన్లకు తరలించారు. ఐ.పోలవరం పోలీస్ స్టేషన్ నుంచి బుధవారం రాత్రి మురమళ్ల కళ్యాణమండపం ఆశాలను తరలించారు. ప్రభుత్వ నిర్బంధాన్ని ప్రశ్నిస్తూ ఆశా కార్యకర్తలు మండల తహశీల్దార్ ఆఫీస్ ల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. ఆశ వర్కర్ల నిర్బంధాన్ని సిఐటియు జిల్లా కార్య దర్శి గుదే దుర్గా ప్రసాద్, నూకల బలరాం ఖండించారు. **ఆత్రేయపురం** తమ సమస్యలు పరిష్కారం పరిష్కారం కోసం గురువారం తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మండలంలోని ర్యాలీ ఆత్రేయపురం పిహెచ్‌సిల పరిధిలోగల 57 మంది ఆశ వర్కర్లను పోలీసులు గురువారం మధ్యాహ్నం వరకు నిర్బంధించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తమ సమస్యలు పరిష్కారం కోరుతూ ఆశ వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. **మండపేట** చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా ఆశ వర్కర్ల యూనియన్ సమావేశాన్ని అడ్డుకోవడంలో భాగంగా ప్రభుత్వం ఆశా కార్యకర్తలను గృహనిర్బంధం, అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతోఇప్పటికే పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 6 నుంచి ఆశా కార్యకర్తల ను పోలీసులు అరెస్టులు చేస్తున్నారన్నారు. అనారోగ్యంగా ఉన్న కార్యకర్తలను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కూర్చోబెట్టడం వాళ్ళు రాకపోతే కుటుంబ సభ్యులు తీసుకెళ్లడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం ఈ విధానంలో వ్యవహరిస్తుండడం పద్ధతి కాదన్నారు. గృహనిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఆపేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ పద్మకు వినతి పత్రం అందజేశారు. **కాట్రేనికోన** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడ చేపట్టిన ఆశా కార్యకర్తలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు చేత అక్రమ అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపాలని చూడడం సిగ్గుచేటని సిఐటియు మండల అధ్యక్షులు విత్తనాలు రాంబాబు అన్నారు. ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. **కొత్తపేట** తమ న్యాయపరమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న ఆశా వర్కర్లను కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో నిర్బంధం చేయడం హేయమైన చర్య అని నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. విజయవాడలో ధర్నాకు ఆశా వర్కర్లను వెళ్లకుండా పోలీసులతో అడ్డుకట్ట వేయడం సిఎం జగన్ నిరంకుశత్వానికి అర్థం పడుతుందని విమర్శించారు. వారి న్యాయపరమైన డిమాండ్ల కోసం ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లకు టిడిపి మద్దతు వుంటుందని సత్యానందరావు ప్రకటించారు. **ఆలమూరు**తమ డిమాండ్ల సాధన కోసం ఆశ వర్కర్ల చలో విజయవాడ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడంతో ఆలమూరు పోలీస్ స్టేషన్ వద్ద గురువారం ఆశ వర్కర్ల నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ తెలిపిన వివరాలు ప్రకారం గురువారం వేకువ జామున ప్రత్యేక బస్సులో కాకినాడ జిల్లా, కరప మండలం, వేలంగి పిహెచ్‌సికి చెందిన 17 మంది ఆశ కార్యకర్తలు విజయవాడ బయలుదేరి వెళుతున్నారన్నారు. ఈ క్రమంలో జొన్నాడ సెంటర్ వచ్చేసరికి అప్పటికే తనిఖీలు నిర్వహిస్తున్నా పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కి తరలించారు. అలాగే వారి సొంత పూసికత్తుపై తర్వాత విడుదల చేశామన్నారు. ఆశాలు దీనిపై స్పందిస్తూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడకు తరలి వెళ్తున్న మమ్మల్ని పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీనితో వారంతా స్టేషన్ ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు

కాట్రేనికోన తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-అమలాపురం

లోక్‌సభ శాసనసభ సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను సజావుగా నిష్పక్షపాతంగా శాంతియుత వాతావరణం లో పారదర్శకంగా సాగేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు స్పష్టం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు జిల్లా వ్యాప్తంగా ఉన్న డిడిఒలతో సమావేశం నిర్వహించి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది వివరాలు సేకరణకు సంబంధించి విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 010 పద్దు నుంచి జీతభత్యాలు డ్రా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ, ఉద్యోగ వ్యక్తిగత వివరాలు భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ఉద్యోగుల సమగ్ర డేటా పర్సనల్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ నందు నమోదు చేయించుకోవాలని సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఎన్నికల్లో పోలింగ్ విధులైన ప్రిసైడింగ్ అధికారి సహాయ పెసైడింగ్ అధికారి ఇతర పోలింగ్ సిబ్బంది కోసం గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల వివరా లను, ప్రభుత్వ ఉద్యోగుల సమగ్ర డేటా పర్సనల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పిపిఎంఎస్) పోర్టల్‌లో నమోదు విధి విధానాలపై నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ కు చెందిన డిఐఒ సుబ్బారావు శాస్త్రీయ, సాంకేతికపరమైన అవగాహనను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పెంపొందించారన్నారు. ఎన్నికల నిర్వహణ కు సంబంధించి ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన పక్షంలో ఎన్నికల సంఘం తీసుకునే చర్యల కు బాధ్యులు కావలసివస్తుందన్నారు. జిల్లాలో ఉద్యోగుల సమగ్ర సమాచారం పి పి ఎమ్ఎస్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను స్థానిక కలెక్టరేట్లో 10 కంప్యూటర్ల సహాయంతో నిర్వహిస్తారన్నారు. తప్పనిసరిగా స్థానిక కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి డేటా ఎంట్రీ చేయాల్సి ఉంటుందని ప్రతి శాఖకు డేటా ఎంట్రీ కొరకు సమయాలను నిర్దేశించి ఆ యొక్క షెడ్యూల్ నివేదికలను ఆయా శాఖలకు ముందుగా పంపడం జరుగుతుందన్నారు. ఆ సమయంలో సంబంధిత శాఖ సిబ్బంది వివరా లతో హాజరై డేటా ఎంట్రీ చేయించు కోవాలన్నారు. ఈ డేటా ఎంట్రీ లో ఉద్యోగుల వ్యక్తిగత వివరాలతో పాటు వారి నివాస ప్రాంతం, మండలం, అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లా వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. గతంలో ఎన్నికలు విధులు నిర్వహించిన వివరాలను నమోదు చేయాలని సూచించారు, కాంట్రాక్టు పొరుగు సేవల సిబ్బందిని డేటా ఎంట్రీ చేయాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికల సంఘం మార్గ దర్శకాలు ప్రకారం జూన్ 30, 2024 లోపు రిటైర్డ్ అయ్యే గెజిటెడ్ ఉద్యోగులను డేటా ఎంట్రీ చేయాల్సిన అవసరం లేదన్నారు ఒక ఫారంలో సిఎఫ్ఎంఎస్ వివరాలతో నింపాలని, రెండో ఫారంలో ఉద్యోగుల వ్యక్తిగత సమాచారాన్ని నింపాలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ టి.వైద్యనాథ్ శర్మ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యల పరిశీలన

ప్రజాశక్తి-ఆలమూరు

రానున్న ఎన్నికలలో నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ ఎ.గోపాలకృష్ణ సిబ్బందితో కలిసి గురు వారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధి 18 గ్రామాల్లో మడికి, చెముడులంక, బడుగువానిలంక, మూలస్థానం, చొప్పెల్ల, జొన్నాడలలో కేంద్రాలను పరిశీలించి సమస్యలు గుర్తించామన్నారు. ఇందులో అధిక శాతం సంతప్తిగానే ఉన్నాయని, కొన్ని కేంద్రాల వద్ద ర్యాంపులు లేవని ఆయన తెలిపారు. అలాగే వికలాంగులు, వృద్ధులకు అసౌకర్యం కలగకుండా ఓటు వినియోగించుకునే విధంగా సిద్ధం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు బిఎల్ఒలతో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సందీప్ కుమార్, విఆర్ఒలు సూర్యప్రకాష్, జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

మడికి స్కూల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ గోపాలకృష్ణ

చైర్‌పర్సన్ రాణికి పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న సుప్రియ

చైర్ పర్సన్ రాణిని కలిసిన పట్టణ ప్రణాళిక అధికారి

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ ప్రణాళిక అధికారిగా బాధ్యతలు చేపట్టిన సుప్రియ మునిసిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. సుప్రియ నిడదవోలు మున్సిపాలిటీ నుంచి ఎన్నికల సాధారణ బదిలీలో భాగంగా మండపేట విచ్చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-మండపేట

మండపేట సబ్ డివిజన్లోని ద్వారపూడి సెక్షన్ పరిధిలో తాపేశ్వరం సబ్ స్టేషన్ ఏరియాలో శుక్రవారం ఉదయం 8 గంటల మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగే మరమ్మత్తులుఉ చేపడతామనిని విద్యుత్ శాఖ రామచంద్రపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.విజయానంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో తాపేశ్వరం, ఇప్పనపాడు, అర్తమూరు తదితర గ్రామాల్లో విద్యుత్ సరపరా నిలిపివేస్తామన్నారు.

కార్టూ'నిజం'



వాళ్లేమో నిధుల కోత, వీళ్లేమో పథకాల్లో కోత... ఎన్నికల్లో ఓటుతో ఊచకోత కోస్తే గానీ... లాభం లేదురా!!!

దళితులపై దాడులను అరికట్టడంలో విఫలం

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి

ప్రజాశక్తి-అమలాపురం

దేశంలో దళితులు, ఆదివాసీలు, మహిళల మీద జరుగుతున్న దాడులను అరికట్టడంలో పాలక పార్టీలు విఫలమవుతున్నాయని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి అన్నారు. మహనీయుల జీవిత చరిత్రతో కూడిన ముద్రించిన 2024 డైరీ ఆవిష్కరణ గురువారం అమలాపురంలో జరిగింది. ఎస్‌సి, ఎస్ టి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయి రాంబాబు, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, నాయకులు శెట్టిబత్తుల తులసీరావు, గుడే దుర్గాప్రసాద్, కారెం వెంకటేశ్వరరావు తదితరులు డైరీ ఆవిష్కరించారు. అనంతరం అంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ దళిత, గిరిజనులకు ఉన్న రక్షణ చట్టాలు కాలరాయబడుతున్నాయి. దళిత గిరిజనులకు రక్షణ, భద్రత కల్పించడంలేదన్నారు. మన రాష్ట్రంలో సామాజిక సాధికారత యాత్రలు జరుగుతున్న సమయంలోనే చాలాచోట్ల కులదురంకార దాడులు, అత్యాచారాలు, హత్యలు జరిగాయన్నారు..విజయవాడలో స్వరాజ్య మైదానంలో అంబేద్కర్ విగ్రహం స్ఫూర్తిగా ఉంది అని అంటే కులవ్యవస్థకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి ప్రభుత్వమే న్యాయకత్వం వహించాలన్నారు. ప్రభుత్వ అధికారులు, మంత్రులు, ఎంఎల్ఎలు బాధ్యత తీసుకుని కులవ్యవస్థ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. అప్పుడే మన దేశంలో కులనిర్మూలన జరిగి అంబేద్కర్ కలలు నేరవేరుతాయి. సామాజిక న్యాయం సాధించబడుతుందన్నారు. ఈ నెల 7న ప్రవేశపెట్టిన ఓట్‌ఆన్ బడ్జెటు లో సాంఘిక సంక్షేమ శాఖకు నిధులు తగ్గించి అంకెలు గారడీ చేశారన్నారు. గత ఐదు సంవత్సరాల బడ్జెట్ నవరత్నాలకు తప్ప దళితుల మౌలిక సదుపాయాలకు నిధులు లేవన్నారు. మాల, మాదిగ, రెల్లి కార్పోరేషన్స్‌కు నిధులు లేకుండా నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కి దక్కుతుందని అన్నారు. సామాజిక సాధికారత యాత్రలు పేరుతో జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సులు అమలు , కులవ్యవస్థ కు వ్యతిరేకంగా ప్రచారం చేసి ఉంటే డబ్బులు , సమయం మిగిలి మంచి పని చేసిన వారే ఉండేవారు.కానీ వృధా అయిందన్నారు. కులవ్యవస్థకు వ్యతిరేకంగా ప్రభుత్వాలే ప్రచారం నిర్వహించాలన్నారు. కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ రిజర్వేషన్లు లేకుండా చేస్తున్నారన్నారు. సబ్ ప్లాన్ చట్టం తెస్తానని చెప్పిన ప్రధాని మోడీ నిధులు కేటాయించడంలో వివక్ష చూపుతున్నారన్నారు . దళితులకు ఉన్న చట్టాలు అమలు కు పోరాడుతూ అసమానతలు లేని అభివద్ధికరమైన సమాజ మార్పు కోసం పోరాడాలన్నారు. రాంబాబు మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రతో కూడిన 2024 డైరీ ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు.

డైరీ ఆవిష్కరణలో పాల్గొన్న మాల్యాద్రి తదితరులు

పథకాల్లో అధిక శాతం లబ్ధిదారులు మహిళలే

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో అధిక శాతం లబ్ధి చేకూరింది మహిళలకేనని ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ వ్యాఖ్యానించారు. గురువారం పట్టణంలో లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో జరిగిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో మహిళలకు అందిస్తున్న ప్రతి పథకాల్లో ఫలాలు ఎక్కువ శాతం మహిళలకు వస్తున్నాయన్నారు. సిఎం జగన్ చేస్తున్న అభివృద్ధి పథకాలు గురించి డ్వాక్రా మహిళలకు వివరించారు కార్యక్రమం అనంతరం డ్వాక్రా మహిళలు సిఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్మన్లు చింతపల్లి నాగేశ్వరావు, కొలమూరి శివాజీ, మున్సిపల్ విప్ వాద్రేవు సాయి ప్రసాద్, పెట్టా శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు ఆసరా చెక్కు అందజేస్తున్న ఎంపీ బోస్, పిల్లి సూర్యప్రకాష్

పట్టణంలో గడప..గడపకూ

సిఎం జగన్ అమలు చేస్తున్న పథకాలు గురించి ప్రజలకి వివరిస్తూ 2024లో మళ్లీ వైసిపిని గెలిపించాలని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ కోరారు. గడప..గడపకూ మన ప్రభుత్వం లో భాగంగా వారు గురువారం పట్టణంలో పర్యటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్ , వార్డు కౌన్సిలర్ కేత సుజాత శ్రీనివాస్, వార్డు నాయకులు వడ్డాది సత్తిబాబు, సూరంపూడి రాంబాబు , మున్సిపల్ వైస్ చైర్మన్ కె.శివాజీ, వార్డు కౌన్సిలర్లు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాల హక్కులు హరిస్తోన్న కేంద్రం

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తోందని సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం గడియార స్తంభం సెంటర్ గురువారం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉందేదించి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంబ్ర మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేరళ రాష్ట్రంపై నిర్లక్ష్యం వివక్ష చూపుతూ రాష్ట్రానికి రావాల్సినటువంటి నిధులు కోత విధిస్తుందని వివిధ రాష్ట్రాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. ఇటువంటి మతోన్మాద మనువాద బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఐక్యంతో గద్దె దించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం నిధులు, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ లాంటి అనేక అంశాల్లో ద్రోహం చేస్తోందని గొంతెత్తి ప్రశ్నించాల్సిన వైసిపి ప్రభుత్వం నోరు ఎత్తడం లేదని విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు సిపిఎం జిల్లా కన్వీనర్ కారెంవెంకటేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, సిపిఎం జిల్లా నాయకులు విప్పర్తి మోహన్ రావు, భాస్కర్ రావు నిమ్మకాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

అమలాపురంలో వామపక్ష పార్టీల నేతల నిరసన

సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల ప్రారంభం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నగర పంచాయతీ కార్యాలయం అవరణ లో నేషనల్ సపాయి కర్మచారిస్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా రెల్లి కుటుంబాలకు మంజూరైన 2 సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలను గురువారం చైర్మన్ ప్రవీణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ వ్యర్థాలను జనా వాసాలకు దూరంగా తరలించి, పర్యావరణానికి విఘాతం లేని విధంగా చేయడంలో ఈ వాహనాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వీటిని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నగర పంచాయతీని క్లీన్ నగరంగా తీర్చి దిద్దడం లో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో వాహన లబ్ధి దారులు నిమ్మకాయల మహాలక్ష్మి, కాకి తలుపులమ్మలతో పాటు నగర పంచాయతీ మేనేజర్ నూకరాజు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ప్రవీణ్‌కుమార్

నులిపురుగులనివారణ పోస్టర్ ఆవిష్కరణ

నగర పంచాయతీ కార్యాలయం అవరణ లో ఫిబ్రవరి 9న డీ వార్మింగ్ డే ను పురస్కరించుకుని ఆరోగ్య సిబ్బంది సమక్షంలో గురువారం నులిపురుగులు మందు పోస్టర్ ను చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పిల్లలందరూ నులిపురుగులు మాత్రలు వేసుకోవాలని పిలుపునిచ్చారు

గ్రామాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం .

అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ కోరారు. కపిలేశ్వరపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి శాఖల వారీ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. పలు గ్రామాల్లో సమస్యలను సర్పంచ్‌లు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో వైస్ ఎంపిపి లు గుణ్ణం భాను ప్రసాద్, శాకా శ్రీనివాస్, హౌసింగ్ ఎఇ పివివి. సత్యనారాయణ మూర్తి, మండల జెఇ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-అయినవిల్లి

వీరవల్లిపాలెం, అయినవిల్లిలంక గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవతం చేయాలని పంచాయితీ కార్యదర్శులను, గ్రామ రెవెన్యూ అధికారులను సిబ్బందిని అయినవిల్లి తహశీల్దార్ డిఎల్.ప్రమద్వార్ ఆదేశించారు. వీరవల్లిపాలెం , అయినవిల్లి లంక గ్రామల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆమె వెంట డిప్యూటీ తహశీల్దార్ అశోక్ పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

రిజిస్ట్రేషన్ల పరిశీలిస్తున్న తహశీల్దార్

మాట్లాడుతున్న సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం

గ్రామాభివృద్ధి, సంక్షేమంపై సమీక్షకు సిద్ధం

ప్రజాశక్తి-మండపేట

ఏడిదలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై సమీక్షకు సిద్ధమని సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేవంలో మాట్లా డుతూ ఇటీవల గ్రామంలో జరిగిన గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు గ్రామంలో సమస్యలు తెలుసు కుని ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరిస్తున్నారన్నారు. గ్రామంలో ఇప్పటివరకు అమ్మ ఒడి, చేయూత, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్, వైఎస్ఆర్ కంటి వెలుగు తదితర రూ.115 కోట్లతో సంక్షేమం చేపట్టామన్నారు. రైతులు పండించుకున్న ధాన్యాన్ని తరలిం చేందుకు అణువుగా పుంతరోడ్లను, వద్ది ఉన్నత పాఠ శాల్లో విద్యార్థులు సౌకర్యం మంచినీటి సౌక ర్యం, రోడ్లు, డ్రైన్లు, దళిత వాడల అభివృ ద్ధితోపాటు శ్మశాన వాటిక తదితర సుమారు రూ.3కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అంతేకాకుండా మరో రూ.80లక్షల పనులు ఇప్పటికే జరుగు తున్నా యన్నారు. అభివృద్ధి, సంక్షేమ పనులపై గ్రామంలో సంత మార్కెట్ వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పలివెల సుధాకర్, సొసైటీ అధ్యక్షులు రామిశెట్టి శ్రీహరి, పంచాయతీ వార్డు సభ్యుడు చిలుకూరు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు అందజేస్తున్న పిఎసిఎస్ చైర్‌పర్సన్

ధాన్యం కొనుగోలు సిబ్బందికి వేతనాలు

ప్రజాశక్తి -మామిడికుదురు

పాశర్లపూడి పిఎసిఎస్ పరిధిలో పాశర్లపూడి, లూటుకర్రు ఆర్‌బికెలో ధాన్యం కొనుగోలు సిబ్బందికి వేతనాలను గురువారం పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ యువివి. సత్యనారాయణ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సిఇఒ వై.ఏసురావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్ లోగురువారం డిఆర్ఒ ఛాంబర్ నందు ఇంటర్మీడియట్ బోర్డ్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు తో పరీక్షల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లపై జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి ఇంటర్మీడియట్ బోర్డ్ పబ్లిక్ పరీక్షలు మార్చి ఒకటో తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రశాంత వాతావరణంలో పక్కటి ప్రణాళిక సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. ప్రశ్నాపత్రాల భద్రత, తరలింపు అంశంలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో కనీస వసతులు ఉండేలా కళాశాలల యజమాన్యాలు చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు నిర్వహణ అనంతరం జవాబు పత్రాలు తరలింపు లో కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని ఎక్కడా ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సజావుగా ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్ష సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులను, పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి వసతులు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను డిఆర్ఒ ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 38 పరీక్ష కేంద్రాలు ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించిన పబ్లిక్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల ఒకటో తేదీ నుండి 20వ తేదీ వరకు జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 11 నుంచి 20 వరకు నిర్వ హిస్తారన్నారు. మార్చి ఒకటో తేదీ సెకండ్ లాంగ్వేజ్ పేపర్ వన్, రెండో తేదీ సెకండ్ లాంగ్వేజ్ పేపర్ 2, నాలుగో తేదీ ఇంగ్లిష్ పేపర్ వన్, ఐదో తేదీ ఇంగ్లిష్ పేపర్ 2, ఆరో తేదీ మ్యాథ్స్ పేపర్ 1 ఎ, బోటనీ పేపర్ వన్ సివిక్స్ పేపర్ వన్, ఏడో తేదీ లెక్కలు పేపర్ 2 ఎ, బోటనీ పేపర్ 2, సివిక్స్ పేపర్ 2, 9న లెక్కలు పేపర్ 1 బి, జువాలజీ పేపర్ వన్, 11న లెక్కలు పేపర్ 2 బి, హిస్టరీ పేపర్ 2 జువాలజీ పేపర్ 2, 12న ఫిజిక్స్ పేపర్ వన్, ఆర్థిక శాస్త్రం పేపర్ వన్, 13న భౌతిక శాస్త్రం పేపర్ 2, ఆర్థిక శాస్త్రం పేపర్ 2, 16న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ వన్, లాజిక్ పేపర్ వన్ (బ్రిడ్జ్ కోర్స్ లెక్కలు పేపర్ 1), 18న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 2, లాజిక్ పేపర్ 2 (బ్రిడ్జ్ కోర్స్ లెక్కలు పేపర్ 2), 19న మోడరన్ లాంగ్వేజ్ పేపర్ వన్, జియోగ్రఫీ పేపర్ వన్ 20న మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 2 జియోగ్రఫీ పేపర్ 2 పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు

ఈ కార్యక్రమంలో ఇంటర్మీ డియట్ ఎడ్యుకేషన్ బోర్డు జిల్లా అధికారి వి సోమశేఖర రావు జిల్లా పబ్లిక్ పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్వి.మంగారావు, పి.గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్లు పోలీస్ సిబ్బంది రవాణా శాఖ అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులు ట్రాన్స్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

స్వాధీనం చేసుకున్న బియ్యంతో అధికారులు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని పీడీఎస్ రైస్ ను విజిలెన్స్ అండ్ సివిల్ సప్లై అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. స్థానిక గోకవరం రోడ్డు వైపు వాహనాల్లో పీడీఎస్ రైస్ ను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో గురువారం తెల్లవారుజామున విజిలెన్స్ మరియు సివిల్ సప్లై అధికారులు స్థానిక పోలీసులతో దాడులు నిర్వహించారు. ఈ దాడులో బావి శెట్టి కనకరాజు అనే వ్యక్తి 54 ప్లాస్టిక్ బస్తాలలో పిడిఎస్ రైస్ ను ఒక వాహనంలో తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. అలాగే జొన్నాడ గ్రామానికి చెందిన నల్లమిశెట్టి లక్ష్మణరావు అనే వ్యక్తి 20 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గోనేడ నుంచి గోకవరం వైపు తరలిస్తుండగా అతనిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వీరిపై వీరిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎస్ఐ ఎ.జనార్ధన్ రెడ్డి, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ జిఎంఎం.కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేకాడుతున్న 8 మంది అరెస్టు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని దుళ్ల-మురమండ పుంత రోడ్డులోని జీడిమామిడి జగ్గారావు సర్వర్లో పేకాట శిబిరంపై గురువారం అర్ధరాత్రి దాడి చేసి 8 మందిని అరెస్టు చేశామని కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు. వీరంతా దుళ్ల గ్రామానికి చెందిన వారిగా తెలిపారు. వారి నుంచి రూ.16,240 నగదు, ఎనిమిది సెల్ ఫోన్లు, నాలుగు బైకులు, 52 పేకముక్కలు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా, ఉపేక్షించబోమని, అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో స్టేషన్ నైట్ ఇన్ఛార్జి సిహెచ్.వెంకటరమణ స్టేషన్, సిబ్బంది పాల్గొన్నారు.

9 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - కడియం

కడియం గ్రామం, ప్రధాన కాలువ గట్టు, దొరయ్య రైస్ మిల్లు ఎదురుగా అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తిని గురువారం అరెస్టు చేశామని సిఐ బి.తులసీధర్, ఎస్ఐ అష్ఫాక్ తెలిపారు. అతని నుంచి రూ.1,200 విలువైన 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

సారా కేసులో మహిళకు రిమాండ్

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లులో సారా విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసి కోర్టులు హాజరుపర్చగా 14 రోజులు రిమాండ్ విధించాని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. చాగల్లు-పసివేదల రోడ్డులో మట్ట మంగ అనే ఆ మహిళ వద్ద ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నా మన్నారు. నిడదవోలు కోర్టులో హాజరపరచగా రిమాండ్ విధించాని తెలిపారు. ఆమెను రాజమహేంద్ర వరం సెంట్రల్జైలుకు తరలించారన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

యాదవోలు గోపాలపురం రోడ్డులో సబ్ స్టేషన్ రోడ్డు లోపల గల జీడిమామిడి తోటలో యాదవోలు చెందిన చిలకా వెంకటేశ్వరరావు(48) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. క్యారేజీ తీసుకుని వెళ్లి ఎంతకు తిరిగి రాకపోవడంతో మృతుని కుమారుడు సాయిరాం తోటలోకి వెళ్లి చూడగా మృతి చెంది ఉన్నాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సిఐ కె.రామకృష్ణ, ఎస్ఐ కె.శ్రీహరిరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

జనసేన బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో నల్లాకులవారిపాలెం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీల కార్యకర్త కోలా మణికంఠసాయి ఇటీవల ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బివిఎస్ఎన్.ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన జనసేన కార్యాలయం సిబ్బందితో మాట్లాడి బీమా సొమ్ము వచ్చేలా కృషి చేశారు. జనసైనికుడి కుటుంబ సభ్యులు ఇదే విషయాన్ని మండల అధ్యక్షులు పిప్పర రవి, జనసేన -టీడీపీ సమన్వయ కర్త, బిసి నాయకులు పాలా వీరాస్వామి మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లారు. మతి చెందిన జనసైనికుడి తల్లితండ్రులు కోలా వెంకట శ్రీనివాసు, పార్వతిలకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రూ.5 లక్షల చెక్కును అందించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సాయి తండ్రి మాట్లాడుతూ తమకు సాయం అందించిన పవన్కళ్యాణ్కు, జిల్లా అధ్యక్షులు కొటికలపుడి చినబాబు, నియోజకవర్గ సమన్వయకర్త బివిఎస్ఎన్.ప్రసాద్, మండల అధ్యక్షులు పిప్పర రవి, క్రియాశీల వాలంటీర్ నల్లాకులవారి పాలెం ఉప సర్పంచ్ కోలా శ్రీను, గ్రామ అధ్యక్షుడు కోపెల్ల నాని, పట్టాభి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపిలో 50 మంది చేరిక

ప్రజాశక్తి - బిక్కవోలు

కొమరిపాలెంలో 50 మంది వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలో ఇంకా చాలా మంది టిడిపిలో చేరే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వేణుగోపాలరెడ్డి, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి డివిఆర్, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కర్రి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ వెంకటరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు పలువురి అభినందన

ప్రజాశక్తి-మండపేట

టెన్నీకాయిట్ విజేతలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఇటీవల ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెంలో జరిగిన 67వ రాష్ట్రస్థాయి ఎస్జిఎఫ్ ఎపి పోటీల్లో అండర్-14 టెన్నీకాయిట్ విభాగంలో స్థానిక ఎస్విఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు బళ్ల సత్యనారాయణ, కొల్లి అజయ్ కుమార్ లను వ్యాయామ ఉపాధ్యాయులు చొల్లంగి లక్ష్మీ శ్రీనివాసరావు అభినందించారు. గురువారం పాఠశాల ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల హెచ్ఎం రేలంగి నాగ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి బళ్ళ సత్యనారాయణ త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. టెన్నీకాయిట్ ఆటలో మండపేట విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచారని అదే విజయపరంపరను కొనసాగిస్తూ త్వరలో జరిగే జాతీయస్థాయి పోటీలలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చిన్నం సత్యనారాయణ,ఎల్ శ్రీనివాసరావు, ఐ.ప్రసాద్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ ఎల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మృతుడు రాజబాబు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-మండపేట

మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న కె.కృష్ణవేణి

ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందిన మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుడు బుంగా రాజబాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి డిమాండ్ చేశారు. గురువారం బాధిత కుటుంబాన్ని ఆమె కార్మిక నాయకులతో కలిసి పరామర్శించి మాట్లాడుతూ మృతి చెందిన కార్మిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రూ.20,000 మట్టి ఖర్చులతో పాటు రూ రెండు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా మతుని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిల్లా ఎంపిడిఒల సంఘం ఏర్పాటు

అధ్యక్షునిగా అల్లవరం ఎంపిడిఒ కృష్ణ మోహన్

ప్రజాశక్తి-అమలాపురం

ఇటీవల ఎన్నికల బదిలీలు కారణంగా కొందరు ఎంపిడిఒలు ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు. అదేవిధంగా ఇతర జిల్లాల నుండి ఎంపిడిఒలు డాక్టర్బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వచ్చారు.కోనసీమ జిల్లా ఎంపిడిఒ ల సంఘం ఇంత వరకు లేనందున గురువారం నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా అల్లవరం ఎంపిడిఒ బి.కృష్ణ మోహన్, ఉపాధ్యక్షులుగా ఎస్.వెంకటేశ్వరరావు (ఆత్రేయపురం), జె.వెంకటేశ్వరరావు (అమలాపురం), త్రిశూల పాణి (పి.గన్నవరం), టిఎస్-ఎస్.మూర్తి(అయినవిల్లి), కార్య దర్శులుగా కె.వాణి (కొత్తపేట) కె.శ్రీదేవి(కాట్రేనికోన), కెవిలక్ష్మి (రాయవరం), కెవిఎన్.రావు (ముమ్మిడివరం), కోశాధికా రిగా శ్రీనివాస్ (రావులపాలెం)ను ఎన్నుకు న్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన ఎంపిడిఒల సంఘం కార్యవర్గం మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారులను కలిశారు.

బి.కృష్ణ మోహన్

కాంగ్రెస్ పార్టీ తరపున టిక్కెట్ల కోసం దరఖాస్తు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పిసిసి ప్రధాన కార్యదర్శి ఆకుల భాగ్యసూర్యలక్ష్మి, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, పిసిసి సభ్యుడు, రూరల్ ఇన్చార్జ్ బాలేపల్లి మురళీధర్ పోటీ చేసే అవకాశం కల్పించాలని దరఖాస్తు చేశారు. ఈ మేరకు బుధవారం విజయవాడలో కాంగ్రెస్ వార్ రూమ్ ఇన్ఛార్జ్ వెంకటేష్ని కలిసి దరఖాస్తులను అందించారు. బాలేపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వెన్నంటి నడుస్తూ బలోపేతానికి కృషి చేస్తున్నానని, ఎఐసిసి, పిసిసి బాధ్యత అప్పగించినా సమర్థవం తంగా నిర్వర్తిస్తూ పార్టీని ముందుకు తీసుకుని వెళు తున్నట్టు వివరించారు. 2024 ఎన్నికల్లో తనకు రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగేందుకు అవకాశం కల్పించాలని కోరారు. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గతంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలిగా పార్టీని ముందుకు తీసుకుని వెళ్లానని, ప్రస్తుతం పిసిసి ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నానని తెలిపారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి తనకు రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఓట్ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ను ఆవిష్కరించారు. స్థానిక వరహాల య్యపేటలోని యాసలపు సూర్యారావు భవనంలో జరిగిన యుటిఎఫ్ కార్యవర్గ సమావేశంలో పలువురు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్ అమలు చేసిన వారికే ఓటు వేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంఎస్సి. మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి బి.జాన్ కెనడి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే తాళ్లరేవు మండలంలో ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ను యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నీలపల్లిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి. నాగమణి మాట్లా డారు. ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వారం రోజులలో సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని సిఎం జగన్ నిలబెట్టుకో లేదన్నారు. ఓట్ ఫర్ ఒపిఎస్ నినాదాన్ని ఉద్యోగుల్లోకి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ అధ్యక్షుడు ఎం.తాతారావు, మండల గౌరవధ్యక్షులు గోపి సత్యనారాయణ, నాయకులు మొండి వీరబాబు పాల్గొన్నారు.

సాగుపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జె.తిమ్మా పురం గ్రామంలో గురువారం ఉద్యాన శాఖ, పతంజలి ఫుడ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహనా సదస్సు నిర్వహించారు. మండల ఉద్యాన శాఖ అధికారి ఎస్.సుజాత అధ్యక్షతన మీనవల్లి శ్రీనివాసరావు పామాయిల్ తోటలో జరిగిన ఈ సదస్సులో పతంజలి ఫుడ్స్ పెద్దాపురం మేనేజర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడారు. పామాయిల్ గెలలు కోతకు వచ్చిన సమయాన్ని, గెలల నాణ్యతను గుర్తించి కోత చేపట్టాలన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మహిళల నైపుణ్యాభివృద్ధి కేంద్రం

ప్రజాశక్తి - కాకినాడ

రెడ్క్రాస్ సంస్థ నిర్వహణలో త్వరలోనే ప్రతాప్నగర్లోని శిశు, మహిళాభివృద్ధి నైపుణ్య కేంద్రానికి శాశ్వత భవనం సమకూరనుం దనినగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు తెలిపారు.

క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా గురువారం ఆయన నిర్మాణ పనులను పరిశీలించారు. భవన నిర్మాణ పనులను వేగంగా చేపట్టాలని సూచించారు. జిల్లా రెడ్క్రాస్ ఛైర్మన్ వైడి.రామారావు మాట్లాడుతూ రూ.1.30 కోట్ల సిఎస్ఆర్ నిధులతో శాశ్వత భవనాన్ని నిర్మిస్తున్నా మన్నారు. అదే ప్రాంగణంలో శిశుగృహాన్ని నిర్మించి మహిళా శిశు సంక్షేమ విభాగానికి అప్పగిస్తామని చెప్పారు. ఎన్నో ఏళ్ళు రెడ్క్రాస్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను నిర్వహిస్తున్నామని, ఇప్పుడు శాశ్వత భవనాన్ని సమకూరుస్తున్నామని వివరించారు. ఈ పర్యటనలో రెడ్క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డిఒ సమీక్ష

ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని రామచంద్రపురం ఆర్డిఒ సుధా సాగర్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రామచంద్రపురం ఆర్డిఒ సుధా సాగర్ గురువారం వివిధ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏవైనా సందేహాలు ఉంటే ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, ఇవిఎంల పనితీరు వాటిపై ప్రజలకు అవగాహన కోసం కార్యక్రమాల రూపొందించి అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి, సిపిఐ, బహుజన సమాజ్ పార్టీ, భారతీయ జనతా పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో మరమ్మతులు, ట్రీకటింగ్ నిమిత్తం విద్యుత్ సరఫరాకు శుక్రవారం అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ముమ్మిడివరం ముమ్మిడివరం మండల విద్యుత్ ఉప కేంద్రం 33/11 కెవి ఫీడర్ పరిధిలో మరమ్మతులు మరియు ట్రీ కట్టింగ్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి ఉదయం 10 గంట వరకు అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపు చేస్తున్నట్లు ఎపిఇపి డిసిఎల్ అమలాపురం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో ఆనాతవరం, అయినా పురం, ముమ్మిడివరం ఎంహెచ్ క్యూ 1, ఎంహెచ్ క్యూ11, ఆర్డబ్ల్యూఎస్, ఠానేల్లంక, కొత్తల్లంక ఫీడర్లు పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు. ఆ గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. **కొత్తపేట** బిళ్ళకుర్రు సబ్ స్టేషన్ లో మరమ్మతుల నిమిత్తం కొత్తపేట మండలంలోని శుక్రవారం అన్ని గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం. రవికుమార్ తెలిపారు విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు

బాధితులకు రూ.60వేల సాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

పట్టణం లోని పెద్ద వంతెన వద్ద అగ్ని ప్రమాదం లో రెండు ఇళ్లు కోల్పోయిన కొండ్రెడ్డి కుటుంబాలకు రామ చంద్రపురం నియోజకవర్గ కాపు ఐక్యత గ్రూపు ద్వారా రూ .60 వేల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. టిడిపి నాయకులు రాయపురెడ్డి రాజా, ఆ పార్టీ నాయకులు డాక్టర్ రఘువీర్ కాంత్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అంద చేశారు.ఈ కార్యక్రమంలో మాగాపు అమ్మిరాజు, చిలుకూరి బ్రదర్స్, తొగరు మూర్తి, అల్లం రామకృష్ణ, చిక్కాల సుబ్బారావు, సలాది శ్రీను, కుప్పాల కొండ, తదితర కాపు నాయకులు పాల్గొన్నారు.

వాడపల్లి వెంకన్న ఆలయ 'డిసి'గా కిషోర్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

బి.కిషోర్

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ డిప్యూటీ కమిషనర్గా బి.కిషోర్ నియమితులయ్యారు. ఆయన గురువారం బాధ్యతలను స్వీకరించారు. డిసిగా ఉద్యోగోన్నతి పై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే యాత్రికులకు ఇబ్బంది తలెత్తకుండా సౌకర్యాలు కల్పనపై కృషి చేస్తానని అన్నారు.

బ్యాంక్ అధికారులకు నగదు అప్పగింత

ప్రజాశక్తి-కొత్తపేట

తనదికాని డబ్బులను తిరిగి బ్యాంకు అధికారులకు అప్పగించి తన నిజాయితీని నిరూపించుకున్నాడు కొత్తపేట కు చెందిన మోటార్ సైకిల్ మెకానిక్ గుబ్బల శ్రీనివాసరావు. వివరాలు ఇవి.. కొత్తపేట గ్రామం కమ్మిరెడ్డిపాలెంలో ఎటిఎమ్ లో బ్యాలెన్స్ చూసుకొనేందుకు శ్రీనివాస్ వెళ్లాడు. అతనికి ఎటిఎమ్ లో రూ.10వేల నగదు కనిపించింది. వెంటనే దానిని తీసుకుని తనదికాని నగదును తిరిగి ఇచ్చేయాలనే ఉద్దేశ్యంతో కొత్తపేట ఎస్బిఐ బ్రాంచి వద్దకు వెళ్లి అకౌంటెంట్ కు అందజేశారు శ్రీనివాస్ నిజాయితీని అకౌంటెంట్ ఇతరులు అభినందించారు.

కరువు భత్యం వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి - బిక్కవోలు

ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న కరువు భత్యం వెంటనే విడుదల చేయాలని ఎస్టియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గురువారం బిక్కవోలులో ఎస్టియు మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. ముఖ్యఅతిథిగా లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా నాగసూరి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ద్వారంపూడి సురేందర్ కుమార్ రెడ్డి ఎన్నికయ్యారు.

త్వరలో జగనన్న పాలవెల్లువ ప్రారంభం

ప్రజాశక్తి- చాగల్లు

మండలంలోని చిక్కాల, కలవలపల్లి, ఎస్.ముప్పవరం, చంద్రవరం, నేలటూరు సచివాలయాల పరిధిలో జగనన్న పాల వెల్లువ కేంద్రాలు ఈ నెల 21 ప్రారంభమవుతాయని ఎంపిడిఒ నాతి బుజ్జి తెలిపారు. ఈ మేరకు ఎపిఎం మంగయమ్మ, వెటర్నరీ డాక్టర్లతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఐదు పంచాయతీల కార్యదర్శులకి, డిజిటల్ అసిస్టెంట్లకి, వెల్ఫేర్ అసిస్టెంట్లకి అవగాహన సమావేశం నిర్వహించామన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE.
NARASARAOPET. PALNADU Dist.
OS. NO. 192/2018
BETWEEN:-
అడ్డా రమాదేవి మరియు ఇతరులు ....పిటిషనర్స్
AND
జక్కా వీరాంజమ్మ మరియ ఇతరులు....రెస్పాండెంట్స్.
పై నెంబర్ పిటిషన్ నందు R.11 అయిన కంపెర్ల రమేష్ చంద్ర ఆదిత్యకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వులు మేరకు సబ్స్టిట్యూట్ సర్వీస్ ద్వారా ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ది.01-03-2024 వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ శ్రీ కోర్టు ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలువుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.
R11) కొంపెర్ల రమేష్ చంద్ర ఆదిత్య, S/o సత్యనారాయణ (లేట్) D.No. 3-144, వేలంపేట్, తురంగి పోస్ట్, కాకినాడ, కాకినాడ జిల్లా.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
వాయిదా ది. 01-03-2024.
ఇట్లు.
పి చక్రపాణి,పిటిషనర్, తరపు న్యాయవాది,
కేబీఆర్ కాంప్లెక్స్, స్టేషన్ రోడ్,
నరసరావుపేట, పల్నాడు జిల్లా,
Cell.No. 9885644203.

జనసైనికులతో కలిసి సేవలు అందిస్తా

పి.గన్నవరం నియోజకవర్గ జనసేన ఇన్ఛార్జి గిడ్డి సత్యనారాయణ

ప్రజాశక్తి-మామిడికుదురు

పి.గన్నవరంలో జరిగిన పరిచయ వేదికలో ప్రసంగిస్తున్న గిడ్డి

జనసైనికులతో కలిసి అందరివాడిగా సేవల ందిసానని పి.గన్నవరం నియోజకవర్గ జనసేన ఇంచార్జి గిడ్డి సత్య నారాయణ అన్నారు. పి.గన్నవరంలో మండల శాఖ అధ్యక్షులు సాధనా లవెంకట సత్యనారాయణ అధ్యక్షతన గురువారం కార్యకర్తల పరిచయ సమావేశం జరిగింది ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తనపై నమ్మకం ఉంచి ఇన్ఛార్జి బాధ్యతలు అప్పగించరన్నారు. కార్యకర్తలు సేవలు ఎనలేని వని వారికి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేత్తామన్నారు. పి.గన్నవరం నుంచి 100మంది వై సి పి కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. వారికి జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశం లో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్చి మద్దా చంటి బాబు, ఎంపిప గనిసెట్టి నాగలక్ష్మి, డి.సాయికష్ణ, జాలెం శ్రీనివాస్ రాజా, పి.రాజేష్, వాసంసెట్టి కుమార్, సర్పంచ్లు అడబాల తాతకాపు, గుబ్బల దుర్గ, యల్లమెల్లి కృష్ణవేణి, జ ల్లి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

నూతన అధికారులను కలిసిన నాయకులు

ప్రజాశక్తి - కడియం

ఇటీవల కడియం మండల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ బి.రమాదేవి, మండల అభివృద్ధి అధికారి జి.రాజ్మనోజ్లను జెసిఎస్ కన్వీనర్ తాడాల చక్రవర్తి ఆధ్వర్యంలో పలువురు నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. వైసిపి నాయకులు సాపిరెడ్డి సూరిబాబు, సాపిరెడ్డి కామేష్, ముద్రగడ ప్రసాద్, దొడ్డా బుజ్జి, ధర్మాసనం వీరభద్రరావు, బుడ్డిగ వీరవెంకట గౌడ్, చింతపర్తి రాంబాబు, గండి రమణ, మండేల బంగారయ్య, నరమామిడి బాలరాజు తదితరులు అధికారులను కలిసిన వారిలో ఉన్నారు.

వెంకన్నకు రూ.6.10లక్షల ఆదాయం

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని తంటికొండ వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి హుండీల ద్వారా రూ.6,10,905 ఆదాయం సమకూరిందని దేవస్థానం కార్యనిర్వాహక అధికారి లక్ష్మణ్కుమార్ తెలిపారు. గురువారం రాజమహేంద్రవరం దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులు సమక్షంలో హుండీల ఆదాయాన్ని లెకించారు. 5 నెలలు 10 రోజులకు ఈ ఆదాయం సమకూరింది. తంటికొండ ఇండియన్ బ్యాంక్ ఇబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు

నేడు సైన్స్ కళాజాతా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నేషనల్ సైంటిఫిక్ టెంపర్ క్యాంపెయిన్లో భాగంగా నగరంలోని రాజమహేంద్రి మహిళా కళాశాల ఆవరణలో ఈ నెల 9నఉదయం 10 గంటలకు సైన్స్ కళాజాతాను నిర్వహిస్తున్నామని జెవివి జిల్లా అధ్యక్షులు ఎం.మల్లికార్జునరావు, జిల్లా కార్యదర్శి వై. పైడియ్య, కోశాధికారి ఎన్.రవిబాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పాటలు, సైన్స్ నాటికలు, లఘు నాటికలు, నృత్యాలు, మ్యాజిక్ ప్రదర్శన వంటి అంశాలు ఉంటాయి. ప్రజల్లో మూఢ నమ్మకాలు తొలగించేందుకు, సైన్సు పట్ల అవగాహన పెంచేందుకు జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 2వేల కిలోమీటర్ల కలుపుతూ శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు కళాజాతాలు జరుగుతున్నాయన్నారు. విజ్ఞాన శాస్త్ర అభిమానులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని కోరారు.

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AND SESSIONS JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL : KAKINADA
M.V.O.P. No. 156/2021
Between:
P. RAMACHANDRA RAJU
...Petitioner
and
P. YEDUKONDALU AND OTHERS
...Respondents
2nd Respondent :
Niru Jogi Padma, W/o. Chanti, D.No. 7-7-16, Water Tank Street, Sattireddy Peta, Peddapuram.
పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంట్కు శ్రీ కోర్టువారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం ది. 16-02-2024 సం॥రం తేదీన వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదాకు మీరు ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.
(By Court Order)
R. రాజలింగేశ్వరరావు, అడ్వకేట్
డో.నెం. 68-8-15/12, అశోక్ నగర్, కాకినాడ. సెల్: 9885955334

దస్తావేజులు పోయినవి
నా క్లయింట్సు అయిన పూర్వం తూర్పుగోదావరిజిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, బ్యాంకుపేట, డోరునెం. 19-4-23రు కాపురస్తులు కోన (లేటు) వెంకటరమణ గారి భార్య 1) కోన అరుణకుమారి, వీరి కుమారుడు 2) కోన ప్రసన్న కుమార్, యీ1వ వారి కుమార్తెలు 3) బదుగు నవ్వకళ 4) అయిత తులసి గార్లు నలుగురు నాకు యిచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింట్సులో 1వ వారికి భర్తగారున్నూ, 2, 3, 4 వార్లకు తండ్రిగారున్నూ అయిన కోన (లేటు) వెంకటరమణ గారికి వారి తండ్రి గారైన కోన ఫకీరు గారున్నూ, మరియు వారి సోదరుడైన కోన సుదర్శనరావు గారున్నూ కలిసి వార్ల తాలూకు జాయింటు అనిర్దిష్టం 2/3వ వంతు హక్కు ఆస్థిని కోన (లేటు) వెంకటరమణ గారికి ఒదులుకుంటూ వారి పేరన ది. 03-07-1995వ సం॥రం॥ తేదీని హక్కువిడుదల దస్తావేజును వ్రాయించి కాకినాడ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వపుస్తకం, దస్తావేజునెం. 4189/1995 రుగా రిజిస్ట్రీ కాబడిన హక్కు విడుదల దస్తావేజు ఒరిజినల్సు మరియు సదరు దస్తావేజు లింకు దస్తావేజు నెం.1783/1995రుగా రిజిష్టీ కాబడిన పారీఖత్తు దస్తావేజు డ్యూప్లికేటు కాపీ యొక్క ఒరిజినల్నూ తీసుకుని ది. 28-01-2024వ సం॥రం॥ తేదీని మా క్లయింట్సులో 1వ వారైన కోన అరుణ కుమారి గారు ఇంటి వద్ద నుండి కాకినాడ రామారావుపేట, సుబ్బయ్య హోటల్ దగ్గరలో గల యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకుకు లోను నిమిత్తము వెళు తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎంత వెతికిననూ దొరకలేదు అని మా క్లయింట్సు తెలియజేసినారు. కావున ఎవరికైనా సదరు దస్తావేజులు దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలదు.
పిల్లి శేషరావు, అడ్వకేటు
కాకినాడ, సెల్: 9949147926